:: “ సుందరకాండ పఠనం ” - కార్యక్రమ ప్రారంభంలో ... :: (29.10.2020)

01. పల్లవి : శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ ।
శ్రీమన్నారాయణ నీ శ్రీపాదమే శరణు ॥ ॥ శ్రీమన్నారాయణ ॥

02. చరణం : కమలాసతీముఖ కమల కమలహిత ।
కమలప్రియ కమలేక్షణ ।
కమలాసనహిత గరుడగమన శ్రీ ।
కమలనాభ నీ పదకమలమే శరణు ॥ ॥ శ్రీమన్నారాయణ ॥

03. చరణం : పరమయోగిజన భాగధేయ శ్రీ ।
పరమ పురుష పరాత్పరా ।
పరమాత్మా పరమాణురూప శ్రీ ।
తిరువేంకటగిరి దేవా శరణు ॥ ॥ శ్రీమన్నారాయణ ॥

- - -